జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం, మే 26, 2024 పేజీలు : 06



## మహిళలకు ఉపాధి కల్పించడానికి కృషి

- జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



జగిత్యాల ప్రతినిధి, మే 25 (ప్రజాజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ స్కూల్ పిల్లలకు అందించే యూనిఫాంలను ఏక రూప దుస్తుల కుట్టు కేంద్రాల ద్వారా ఎస్జీహెచ్ మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో ప్రారంభించడం జరిగిందని జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని విద్యానగర్, తీన్ ఖని చౌరస్తాలో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏక రూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని (స్కూల్ యూనిఫాం కుట్టు మిషన్ కేంద్రాలను) జిల్లా మిగతా 2లో..

# సహకార సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

జూన్ 6న పోలింగ్.. ఫలితాల విడుదల

సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ ఎన్నికల షెడ్యూల్ జారీ

ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, మే 25, (ప్రజాజ్యోతి): సహకార రంగంలో ప్రతిష్టాత్మకంగా పేరొందిన సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట రెండు మండలాల్లో బ్యాంకింగ్ రంగంలో సేవలు అందిస్తున్న సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ చైర్మన్ స్థానం దక్కించుకోవడానికి కీలకంగా –వ్యవహరించింది. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడంతో ఆ పార్టీ అర్బన్ బ్యాంక్ ఎన్నికలను సీరియస్ గా తీసుకోనుంది. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై సమావేశాలు నిర్వహించారు. మరికొందరు స్వతంతంగా రంగంలోకి దిగడానికి సిద్ధమవుతున్నారు. షెడ్యూల్ వెలువడడంతో పట్టణంలో వాతావరణం ఆశావాహుల కదలికలతో సందడిగా మారింది. 12 మంది డైరెక్టర్లు 9 స్థానాల్లో జనరల్ సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ వివరాలను రాష్ట్ర కోఆపరేటీవ్ ఎన్నికల ఆథారిటి శుక్రవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల 27 నుంచి 29 వరకు నామినేషన్ స్వీకరణ, 30న నామినేషన్ పరిశీలిన, 31న ఉపసంహరణ, జూన్ 6వ తేదిన పోలింగ్, అదే రోజున కౌంటింగ్ చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు. 12 డివిజన్లుగా విభజించారు. 12 డైరెక్టర్ల మిగతా 2లో..





## మంత్రి వర్గ విస్తరణలో ఆదికి చోటు ?

- సామాజిక వర్గ ప్రాధాన్యత బట్టి మంత్రిగా స్థానం దక్కే అవకాశం
- మంత్రి వర్గ విస్తరణలో ప్రముఖంగా వినిపిస్తున్న ఆది శ్రీనివాస్ పేరు
- మరో ఆరుగురిలో 'ఆది' ని మంత్రిగా నియమించే యోచన

వేములవాడ, మే 25, (ప్రజాజ్యోతి): ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో చోటు దక్కే అవకాశం మెండుగా కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ విస్తరణ త్వరలో జరగనుండగా, ఈ నేపథ్యంలో వేములవాడ ఎమ్మెల్యే, విప్ ఆది శ్రీనివాస్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆది శ్రీనివాస్ దశాబ్దాల కాలంగా కాంగ్రెస్ నాయకులుగా ఉన్నారు. కరడు గట్టిన కాంగ్రెస్ వాదిగా ఆదికి పేరుంది. పైగా ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హితుడూ, సన్నిహితుడుగా కూడా ఉన్నాడు. ఇప్పటికే తెలంగాణ 119 మంది శాసనసభ్యులు ఉండగా, ఈ లెక్కన ముఖ్యమంత్రితో కలిపి మొత్తం 17 మంది మంత్రులు ఉండాలి. ప్రస్తుతం మిగతా 2లో..

## కోరుట్లలో భూ కబ్జాదార్ ఆగడాలు

- ఫేక్ డాక్యుమెంట్లతో భూములు కబ్జా
- యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- స్థానిక నాయకులు, అధికారుల అండదండలు?
- ప్రశ్నించిన భూయాజమానులపై బెదిరింపులు
- న్యాయం చేయాలని భూ యాజమానుల అభ్యర్థనలు
- చోద్యం చూస్తున్న అధికారులు



కోరుట్ల, మే 5, (ప్రజాజ్యోతి): కోరుట్ల పట్టణంలో కొన్ని ప్రాంతాలలో దొంగ పత్రాలు సృష్టించి అధికారుల అండదండలతో భూ కబ్జాలకు పాల్పడుతూ వాటిలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతూ అసలైన భూ యాజమనులను భయాందోళన గురి చేస్తున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. వివరాల్లోకి వెళ్తే పట్టణంలోని జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న సర్వే నెంబర్ 796/ఇ లో గల 2904 చదరపు గజముల భూమిని 2017 లో చంద్రశేఖర్ రెడ్డి కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. కొనుగోలుకు మిగతా 2లో..



## మంత్రి వర్గ విస్తరణలో ఆదికి చోటు ?

మొదటిపేజీ తరువాయి..

11 మంది మంత్రులే ఉన్నారు. మంత్రి వర్గ విస్తరణలో మరో ఆరుగురికి చోటు దక్కనుంది. మంత్రి వర్గ విస్తరణ లో కొత్త వారికీ, పార్టీ సిద్ధాంతాలనూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలనూ విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళగలిగిన వాళ్ళకూ, వాళ్ళ వాళ్ళ సామాజిక వర్గానికి ఇవ్వాల్సిన ప్రాధాన్యతను బట్టి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి భావిస్తున్నారని తెలుస్తోంది. ఇదిలావుంటే మున్నూరు కాపు వర్గానికి చెందిన ఆది శ్రీనివాస్ కు అవకాశం దక్కే సూచనలు కనిపిస్తున్నాయి. ఆది శ్రీనివాస్ ఓడినా, గెలిచినా ఎప్పుడూ ప్రజల మధ్యే ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో అండదండగా ఉండే జనం మెచ్చిన జననేతగా గుర్తింపు తెచ్చుకున్నాడు. మీడియా చర్చల్లో తరచుగా పాల్గొంటూ, ప్రతి పక్షాల ప్రశ్నలకు ధీటైన జవాబులు చెబుతూ, ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను బలంగా ఏకరువు పెడుతూ, తన వాణిని వినిపిస్తూ వస్తున్నారు. సిరిసిల్ల ప్రాంతం నుండి ఇంత వరకూ బీసీలెవరూ మంత్రులు కాలేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనదైనశైలిలో, ఒరవడితో తీసుకోబోయే నిర్ణయంతో ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఖచ్చితంగా దక్కుతుందని రాజకీయ విశ్లేషకులూ, మేధావులూ, కాంగ్రెస్ నాయకులూ, కార్యకర్తలు భావిస్తున్నారు. ఏదిఏమైనా త్వరలో జరిగే మంత్రి వర్గ విస్తరణలో ఆది శ్రీనివాస్ కు క్యాబినెట్ మంత్రిగా చోటు దక్కుతుందో లేదు వేచిచూడాల్సిందే.

## మహిళలకు ఉపాధి కల్పించడానికి కృషి



మొదటిపేజీ తరువాయి..

కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ స్కూల్ పిల్లలకు అందించే యూనిఫాంలను కుట్టే బాధ్యతను ఈ సంవత్సరం మహిళా సంఘ సభ్యులకు అప్పగించడం జరిగిందని తెలిపారు. స్కూల్ ప్రారంభించే సమయానికి ముందుగానే, యూనిఫాంలు అందించే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని, అవసరమైతే ఒక రోజులో రెండు షిఫ్ట్ లు పని జరిగేలా సభ్యులను ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎస్హెచ్ మహిళలకు మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ ప్రభుత్వం ఏక రూప దుస్తుల కుట్టు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా సూచించారు. గ్రామీణ మండలాల యూనిఫాంల సంఖ్య 1,20,822, పట్టణ పరిధిలో గల యూనిఫాంల సంఖ్య 40,941 అని మొత్తం జిల్లాలో మొత్తం యూనిఫాంల సంఖ్య 1,61,763 అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, మెప్మా ఏఓ శ్రీనివాస్, డీఎంసీ సునీత, టీఎంసీ రజిత, సీఓ రాధ, మహిళా సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సమావేశం



వేములవాడ, మే 25, (ప్రజా జ్యోతి): వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ శ్రీనివాస్ విదేశీ పర్యటన ముగించుకొని నేరుగా సీఎం రేవంత్ రెడ్డి ని వారి నివాసంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ను ఆహ్వానించి, అభినందనలు తెలిపారు. దుబాయ్ పర్యటనపై ఆది శ్రీనివాస్ తో చర్చించారు.

# సహకార సంఘం ఎన్నికల షెడ్యూల్ విడుదల

మొదటిపేజీ తరువాయి...

స్థానాల్లో ఎస్టీ, ఎస్సీలకు ఒక స్థానం, మహిళలకు రెండు స్థానాలు రిజర్వడ్ చేశారు. మిగతా 9 డైరెక్టర్ స్థానాలు జనరల్ గా ఉన్నాయి. 1, 2, 3, 4, 6, 8, 11, 12 వార్డులు –జనరల్, 5వ వార్డు ఎస్సీ, ఎస్టీలకు, 7, 10 మహిళలకు రిజర్వడ్ చేశారు. అర్బన్ బ్యాంకో 6900 మంది సభ్యులు ఉండగా ఓటు హక్కు కలిగిన వారు 6177 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 4800 మంది, మహిళలు 1376 మంది ఓటర్లుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు ఆశావాహులు ఓటర్ లిస్టు తీసుకోవడం, ఓటర్ల వివరాలు సేకరించడం వార్డుల్లో తమ మద్దతుదార్లతో మాట్లాడుతున్నారు.

**సహకార రంగంలో 40 సంవత్సరాలు ..**

సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ సహకార రంగంలో ప్రత్యేక గుర్తింపును సాధించింది 1983 ఏప్రిల్ 4వ తేది నుంచి బ్యాంకింగ్ రంగంలో సేవలు అందిస్తోంది. 40సంవత్సరాల క్రితం రూ.4.05 లక్షల వాటాధనంతో ప్రారంభించిన బ్యాంక్ గడిచిన ఆర్థిక సంవత్సరం వరకు రూ.94 కోట్ల డిపాజిట్లతో ముందుకు సాగుతోంది. గృహనిర్మాణాలు, బంగారు నగల తాకట్టు, డిపాజిట్లు, వ్యాపార మిత్ర, బిజినెస్లకు సంబంధించి రుణాలు అందిస్తున్నారు. దీంతోపాటు బ్యాంక్ ఖాతాదారులకు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన సౌకర్యం కల్పిస్తున్నారు. 1983 నుంచి ఇప్పటి వరకు బ్యాంక్ –చైర్మన్లు, పర్సన్ ఇన్చార్జిలుగా గౌడ విఠల్, ఎన్.గంగాధర్రావు, జె.రామమూర్తి, జె.నాగేశ్వర్రావు, టి. సుదర్శన్రెడ్డి, పి.నర్సింహరెడ్డి, గూడూరి పర్శరాం, పి.గోపాల్రావు, కోడం చిన్నవెంకటేశం, సీహెచ్ శ్రీహరి, గూడూరి ప్రవీణ్, గాజుల –బాలయ్య, ధార్నం లక్ష్మీనారాయణ, గాజుల నారాయణ, గడ్డం విఠల్ పనిచేశారు. ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి పాలక వర్గం పగ్గాలు చేపట్టడానికి ఆశావహులు సిద్ధమవుతున్నారు. అధికార పార్టీ నాయకులు అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తమ జెండా పాతాలని ఎత్తులు వేయగా, బీజేపీ, బీఆర్ఎస్ తమ పట్టు నిలుపుకోవాలని సీరియస్ గా ఉన్నారు

# కోరుట్లలో భూ కబ్జాదార్ ఆగడాలు











మొదటిపేజీ తరువాయి..

ముందు ఆ భూమిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని చంద్రశేఖర్ రెడ్డి భార్య శివరంజన్ రెడ్డి పేపర్లో ప్రకటన ఇచ్చి అభ్యంతరాలు లేకపోవడంతో భూమిని కొనుగోలు చేసినట్లు తెలిపింది. ఈ క్రమంలో చంద్రశేఖర్ రెడ్డి 2018లో చనిపోయాక ఆ భూమిని కాలిక్ అనే వ్యక్తితో పాటు ఇలియాస్ వారి కుమారులు వేరే సర్వే నెంబర్ తో ఉన్న రిజిస్ట్రేషన్ హద్దులతో ఉన్న పేపర్లు చూపిస్తూ ఈ స్థలంలో అక్రమ కట్టడం మొదలుపెట్టడంతో భూయజమాని నిరంజన్ రెడ్డి వారిని ప్రశ్నించగా, ఆ స్థలం వద్దకు వస్తే చంపివేస్తామని తనపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఒకసారి ఆక్సిడెంట్ చేయడానికి కూడా ప్రయత్నం చేశారని శివరంజని రెడ్డి వాపోతుంది. తన భూమిని కాజేస్తున్నారని, మున్సిపల్ అధికారులకు డాక్యుమెంట్ పెట్టి న్యాయం చేయాలని కోరింది. వెంటనే అధికారులు స్పందించి చర్యలు చేపట్టి అక్రమ కట్టడాన్ని కూల్చేశారు. కోరుట్లలో ఇప్పటికే ఈ వ్యక్తుల అక్రమ భూకబ్జాలు కోకొల్లలు ఉన్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో అధికార పార్టీ అండదండలతో వీరు ఆడిందే ఆట పాడిందే పాటగా సాగినట్లు తెలుస్తుంది. గతంలో వీరు అనేకమంది ఇళ్లల్లోకి వెళ్లి ఫలానా భూమి నుండి తప్పుకోకుంటే మీ మంగళ సూత్రంకు గ్యారెంటీ లేదని మహిళలపై బెదిరింపులకు పాల్పడినట్లు పట్టణంలో గుసగుసలు వినిపిస్తున్నాయి. సర్వేనెంబర్ 796/ఇ లో గల భూమి అక్రమ కట్టడం కూల్చివేయడంతో, ఇలాంటివి ఎన్నో ఉన్నాయని, వారి చేతిలలో నష్టపోయిన బాధితులకు కూడా అధికారులు, పోలీసులు స్పందించి న్యాయం జరిగేటట్లు చూడాలని ప్రజలు కోరుచున్నారు.

# ఎంపీ ఎన్నికల ఫలితాలపై ఉత్కంఠ




- పెద్దపల్లి ఎన్నికలో గెలుపోటములపై సర్వత్రా ఆసక్తి
- గెలుపు ధీమాలో ప్రధాన పార్టీల అభ్యర్థులు
- పోలింగ్ సరళిపై పార్టీ నేతలతో సమీక్షలు
- అంతుచిక్కని ఓటరు నాడి
- జూన్ 4న ఫలితం వెలువడే వరకు తప్పని నిరీక్షణ

పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి) మే 25: లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ ఘట్టం ముగిసింది. ఇక కీలకమైన ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి. ఎవరిని పలుకరించినా.. ఎక్కడ ఇద్దరు గుమికూడినా ఎవరు గెలుస్తారనే చర్చే జరుగుతున్నది. ఎన్నికల ఫలితాలపై రాజకీయ పార్టీలు, అభ్యర్థుల్లోనూ తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది. విజయావకాశాలపై ఎవరికి వారుగా అంచనాల్లో నిమగ్నమయ్యారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల బరిలో 42 మంది అభ్యర్థులు ఉన్నారు. పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్ల లెక్కలు, ఆయా ప్రాంతాల్లో ఉన్న పార్టీల బలాబలాలను బేరీజు వేసుకుని ఎవరికి వారుగా బయటకు ధీమాను వ్యక్తం చేస్తున్నప్పటికీ లోపల మాత్రం ఒకింత భయం పార్టీలను వెంటాడుతున్నది.

**అంతుచిక్కని జనం నాడి..**

పెద్దపల్లి ఎన్నికలో ఏ అభ్యర్థి గెలుస్తాడో ఎవ్వరూ అంచనా వేయలేకపోతున్నారు. ఎన్నికల ఫలితాలపై సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా చర్చ జరుగుతున్నది. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు గందరగోళానికి తెరలేపుతున్నాయి. కొందరు కాంగ్రెస్కు అనుకూలంగా చెబితే.. కొందరు అధికార టిఆర్ఎస్ పార్టీకి, మరికొందరు బిజెపికే ఆధిక్యం అని ప్రకటిస్తుండడం అటు నేతలను, ఇటు ప్రజలను సందిగ్ధంలో పడేస్తున్నాయి. పట్టణ ఓటర్ల కంటే గ్రామీణ ఓటర్లే ఎక్కువగా ఈ ఎన్నికల్లో చైతన్యం చూపించారు. ఫలితంగా 2019 ఎన్నికల కంటే కాస్తంత ఎక్కువగా పోలింగ్ నమోదైంది. ఎక్కువగా నమోదైన పోలింగ్ ఎవరికి అనుకూలం? ఎవరికి ప్రతికూలం! అన్నదానిపై ఎవరికి వారుగా లెక్కలు వేసుకుంటున్నారు. ఏదిఏమైనా.. ఈ ఎన్నికల్లో కొంత మార్పు కనబడే అవకాశం ఉన్నదని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**ఎవరి ధీమా వారిదే..!**

పెద్దపల్లి లోక్‌సభ ఎన్నికలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్, కాంగ్రెస్ నుంచి గడ్డం వంశీకృష్ణ, బీజేపీ నుంచి గోమాస శ్రీనివాస్ లు పోటీ పడ్డారు. తొలి నుంచీ కాంగ్రెస్, బీజేపీలు ద్విముఖ పోటీగానే భావించాయి. ఆతర్వాత పరిస్థితులు మారడంతో త్రిముఖ పోటీ నెలకొన్నది. ఎవరికి వారుగా విజయావకాశాలపై ధీమాను వ్యక్తం చేస్తున్నారు. ఏదిఏమైనా.. నిశ్శబ్ద విప్లవంలో ఓటర్లు బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలలో ఏ పార్టీవైపు మొగ్గు చూపారన్న విషయంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. ఈ ఉత్కంఠ వీడాలంటే జూన్ 4వ తేదీ వరకు నేతలు వేచి చూడక తప్పదు.

## అకాల వర్షం అపార నష్టం

**బీభత్సం సృష్టించిన ఈదురు గాలులు**

**పలుచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం**

కోనరావుపేట మే 25 (ప్రజాజ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలంలో శనివారం సాయంత్రం విచిన ఈదురు గాలులు బీభత్సవం సృష్టించాయి. ఇచ్చిన ఈదురు గాలులతో పలుచోట్ల ట్రాన్స్ఫార్మర్లు, విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో పలు గ్రామాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. అంతే కాకుండా కొందరి ఇంటి పైకప్పులు పూర్తిగా కొట్టుకుపోవడంతో వారు నిరాశ్రయులయ్యారు.అతి వేగంగా విచిన ఈదురు గాలులతో కోనరావుపేట వైన్స్ వద్ద ఉన్న రేకుల షెడ్డు పూర్తిగా ధ్వంసమై ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి, స్పందించిన కోనరావుపేట ఎస్సై ఆంజనేయులు క్షతగాత్రున్ని పోలీస్ వాహనంలో సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందేలా చూసి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఏది ఏమైనా విచిన ఈదురు గాలులతో మండలమంతా అతలాకుతలమైంది.





**వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ ముడుపు విప్పిన రైతులు**

ఎల్లారెడ్డిపేట, మే25 ప్రజా జ్యోతి-: ఎల్లారెడ్డి పేటలో గల రావి చెట్టు హన్మాండ్లు కు పంటలు పొట్ట దశకు ఉన్నప్పుడు రాళ్ల వర్షం కురవకుండా ఉండడం కోసం రావి చెట్టు హన్మాండ్ల ఆలయంలో ముడుపు వేయడం జరిగింది.అట్టి ముడుపును నేడు రైతుల ఆధ్వర్యంలో పురోహితులు రాచర్ల దయానంద్ శర్మ ద్వారా ముడుపును విప్పారు.త్వరగా వర్షాలు కురవాలని హన్మాండ్లను రైతులు వేడుకున్నారు. పూజ కార్యక్రమం అనంతరం రైతులకు తీర్థ ప్రసాదాలు అంద జేశారు.రేపు సాయంత్రం ప్రతి ఏటా ఆనవాయితీగా వస్తున్న బండ్ల బోనాల కార్యక్రమం నిర్వహణ జరుగుతుందనీ రైతులు తెలిపారు.

**మిడిల్ పోల్స్ వేసి ప్రమాదాలు అరికట్టండి**

**రైతులతో కలిసి సెస్ ఏ ఈ నీ కలిసిన మాజీ ఎంపీటీసీ**



ఎల్లారెడ్డిపేట్, మే 25 ప్రజా జ్యోతి-: ఎల్లారెడ్డి పేట మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని రైతులకు చాలా మంది పొలాల్లో లూజు లైన్ల ద్వారా పంట పొలాల్లో చేతికందే ఎత్తులో ఎల్లమ్మ గుడి వద్ద గల పంట పొలాల్లో విద్యుత్ వైర్లు ప్రమాదకర స్థాయిలో ఉన్నాయని వాటిని సరి చేయాలనీ కోరుతూ ఎల్లమ్మ గుడి వద్ద గల రైతులు మాజీ ఎంపీటీసీ ఒగ్గు బాలరాజు యాదవ్ దృష్టికి తీసుకు వెళ్లగా స్పందించిన ఒగ్గు బాలరాజు యాదవ్ రైతులను వెంట తీసుకెళ్ళి సెస్ ఎ.డి నీ మరియు సెస్ ఏ.ఈ పృథ్వి ధర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఎల్లమ్మ గుడి వద్ద మొత్తం 33 మంది రైతుల కరెంట్ బోర్లు ఉన్నాయని అక్కడ ఉన్న విద్యుత్ వైర్లు లూజు గా మారయని వాటిని సరిచేయడానికి సుమారు ఆరు మిడిల్ పోల్స్ వేయాలని సెస్ అధికారులతో మాట్లాడగా వారం రోజుల్లో మిడిల్ పోల్స్ వేసి ప్రమాదం జరగకుండా చూస్తామని సెస్ అధికారులు హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ కళాశాలల్లో చేరండి చేర్పించండి"



ఎల్లారెడ్డిపేట్, మే 25 ప్రజా జ్యోతి -: ప్రభుత్వ కళాశాలల్లో చేరాలనీ, తోటివారిని చేర్పించాలనీ ఉచిత మెరుగైన విద్య అందిస్తున్నామని , యెల్లారెడ్డిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చేరాలనీ, అధ్యాపకులు కోరారు. తేదీ 25న వెంకటాపూర్, పోతిరెడ్డిపల్లె, అగ్రహారం , హరిదాస్ నగర్, నారాయణపురం గ్రామాల్లో అధ్యాపకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనుభవం కలిగిన అధ్యాపకులచే విద్యాబోధన , విశాలమైన గదుల సౌకర్యం, ఇంగ్లీష్ , తెలుగు మీడియం బోధన సౌకర్యం, ఉచిత పుస్తకాలు, పోటీ పరీక్షలకు అనుగుణంగా బోధన, ఉపకార వేతనాలు అందించబడుననీ తెలిపారు. ఎన్.ఎస్.ఎస్ ద్వారా సామాజిక సేవకులను తయారు చేయడం, సాంస్కృతిక , క్రీడల్లో ప్రోత్సాహం, ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు , ప్రతిభా పురస్కారాలు,వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందని, కళాశాలలో చేయాలనీ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల యెల్లారెడ్డిపేట అధ్యాపకులు వాసరవేణి పర్శరాములు,చెరుకు భూమక్క , నీరటి విష్ణు ప్రసాద్,కాడి మంజ సాగర్, చిలుక ప్రవళిక , అగోలం గౌతమి ,తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

# ఖని లో ఘనంగా ఇప్టా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, మే 25 (ప్రజా జ్యోతి) రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో జరిగిన ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ (ఇప్టా) 81 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇనుముల రాజమౌళి హాజరై పతాకావిష్కరణ చేశారు. అనంతరం ఇప్టా నాయకులు కే.స్వామి, సిపిఐ నగర కార్యదర్శి కే.కనక రాజ్ లు అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ సాంస్కృతిక రంగంలో మేలు కొలుపు , మేలి మలుపు ఇప్టా అని, కళ కళ కోసం కాదు ప్రజల కోసమన్నారు.దేశానికి స్వాతంత్ర్యం రాక ముందు ముంబాయి నగరం లో 1943 మే 25 న ఆవిర్భవించిందని, అప్పటి నుండి దేశం తో పాటు, రాష్ట్రంలో ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాల పై కళా రూపాల



ద్వారా ప్రజలను చైతన్య పరుస్తూ పోరాటాలకు సంసిద్ధం చేశామన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు ఎంతో మంది కళాకారులు ఇప్టా లో భాగస్వాములై ముందుకు తీసుకెళ్ళారని ,ఉమ్మడి రాష్ట్రంలో ప్రజానాట్యమండలి పేరుపై తెలంగాణ లో నైజాం పరిపాలన కు వ్యతిరేకంగా ప్రజలను కళారూపాల ద్వారా ప్రజలను చైతన్య పరిచినట్లు గుర్తు చేశారు. ప్రజా సమస్యల పైన కళాకారులు అనేకమైన గీతాలను రచించి తమ గళాల ద్వారా ప్రజలను, కార్మికుల ను చైతన్యం పరిచేందుకు మా భూమి, వీధి బాగోతం లాంటి కళలను ప్రదర్శించామని ప్రజా నాట్య మండలి లో సభ్యులు గా ఉన్న ఎంతో మంది కళాకారులు నాగభూషణం, మాదాల రంగారావు, అల్లు రామలింగయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావు, టి.క్రిష్ణ లు ఇప్టా సభ్యులు గా, సినీ కళాకారులు గా కొనసాగారని వారు తెలిపారు.అంతకుముందు ఇప్టా లో పని చేసి అమరులైన కళాకారులకు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ప్రజా నాట్య మండలి నగర కార్యదర్శి ఎజ్జ రాజయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ జిల్లా మాజీ కార్యదర్శి గౌతం గోవర్దన్, నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య, తొడుపునూరి రమేష్ కుమార్, సూర్య, ఓదేమ్మ, పడాల కనకరాజు, కళాకారులు సంబోదు కొంరయ్య, నూకల మొండయ్య, జాల మోహన్, ఆసాల రమ పాల్గొన్నారు.

# ఎస్ ఐ తహసీల్దార్ ల పైలోకా యుక్త లో పిర్యాదు

సుల్తానాబాద్, 25 (ప్రజా జ్యోతి) :గతం లో పని చేసిన ఎలిగేడు తహసీల్దార్ నాగ రాజమ్మ, జూలపల్లి ఎస్ ఐ వెంకట కృష్ణ ల పై ఎలిగేడు మండలం శివపల్లి గ్రామానికి చెందిన దుగ్యాల విజయ ఈ నెల 23 న లోకా యుక్త చైర్మన్ హైదరాబాద్ కు పిర్యాదు చేశారు.గతం లో పని చేసిన తహసీల్దార్ తన పదవిని ఉప యోగించి, అక్రమంగా మా భూమిని మరొకరి పేరున రిజిస్ట్రేషన్ చేయడమేకాకుండ ఉన్నతాదికారుల ఆదేశాల ను ఉల్లంఘించిన ఎస్ ఐ వెంకట కృష్ణ, తహసీల్దార్ నాగ రాజమ్మ ల పై కఠిన చర్యలు తీసుకొని మాకు న్యాయం చేయాలని ఆమె ఆ పిర్యాదు లో పేర్కొన్నది. నా భర్తమొదటి భార్య,కుమారుడు దుగ్యా ల వెంకట్ రావు గత ఏడాది 7-7-2023 లో అనారోగ్యం తో మృతి చెందాడు.నేను నా కూతురు సంగీత కలిసి చంపించారని దుగ్యాల సమతా తన బంధువు లు,మా పై దాడి చేశారని పేర్కొన్నది. వెంకట్ రావు మృతదేహాన్ని విజయ ఇంటి లో వేసి రెండు రోజులు విజయ, సంగీత లను అసభ్య పద జాలంతో దూశిస్తూ పెట్రోల్ పోసి చంపుతామని బెదిరించారని,మీ పేరున ఉన్న ఆస్తి మొత్తం మా పేరున రాసి అడ్వాకెట్ తో నోటరీ చేస్తేనే దహన సంస్కారాలు చేస్తామని బెదిరించి సంతకాలు చేయించారు. ఇంటి లో ఉన్న నగదు, బీరువా లో వెండి, బంగారం భూమి పట్టాదార్ పాసు పుస్తకాలు దొంగిలించారని వారు పిర్యాదు లో పేర్కొన్నారు.మృతుని బంధువులు రూమ్ లో బందించగా నా కూతురు హై కోర్టు లోహే బి య ఎస్ కార్పస్ పిటిషన్ వేసి నన్ను విడిపించారని అందులో జులపల్లి ఎస్ ఐ తన పలుకు బడిని ఉప యోగించి అన్యాయం గా మమ్ము లను మనో వేదనకు గురి చేశారని పేర్కొన్నారు.తహసీల్దార్, ఎస్ ఐ ల పై చర్యలు తీసుకొని , అన్యాయం గా, నా భూమిని అక్రమం గా చేసినరిజిస్ట్రేషన్ ను రద్దు పరుస్తూ తగు న్యాయం చేయాలని ఆమె లోకా యుక్త కు ఇచ్చిన పిర్యాదు లో పేర్కొన్నారు.

**మట్టిపెళ్లలు పడి మృతి చెందిన**

## ఉపాధి కూలి కుటుంబానికి ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం

సిరిసిల్ల జిల్లా క్రైమ్ మే 25, ప్రజా జ్యోతి రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మండలం వెంకట్రావుపేటకు చెందిన మారుపాక రాజవ్వ (48) ప్రమాదవశాత్తు మృతిచెందగా, బాధిత కుటుంబానికి (కుమారుడు మారుపాక బాలకిషన్) కు శనివారం ప్రభుత్వం ద్వారా మంజూరైన రూ.50వేల ఆర్థిక సహాయం అధికారులు అందించారు. ఈ నెల 21న మంగళవారం కోనరావు పేట మండలం వెంకట్రావుపేట లోని కేశవరావు చెరువులో ఉపాధి హామీ పనులకు కూలీలు వెళ్ళారు. ఈ క్రమంలో చెరువు నుంచి తొలగించిన మట్టిని ట్రాక్టర్ లోకి ఎత్తి ఆ ప్రదేశంలోనే కూర్చున్నారు. ప్రమాదవశాత్తు మట్టి పెళ్ళలు వారిపై కూలగా, మారుపాక రాజవ్వ (48), మరో ఆరుగురికి గాయాలు అయ్యాయి. వారందరినీ సిరిసిల్ల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. తీవ్రంగా గాయపడిన రాజవ్వ మృతి చెందింది. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం యాక్ట్ 2005 రూల్స్ ప్రకారం రెండు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా కు గాను ప్రభుత్వం తరుపున ఉపాధి హామీ అధికారులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం గా ఆ కుటుంబానికి 50 వేల ఆర్థిక





సహాయాన్ని అందజేసారు. మిగిలిన ఒక లక్ష 50 వేల రూపాయలు త్వరలో అందచేస్తామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు.

# మల్యాల గ్రామంలో వరిధాన్యాన్ని దొంగలించిన మహిళ

**దొంగలించిన మహిళకు దేహశుద్ధి చేసిన గ్రామస్తులు**

సిరిసిల్ల జిల్లా క్రైమ్ మే. 25 ప్రజా జ్యోతి ; ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కళ్ళల్లో నిల్వ ఉంచడంతో దొంగలు ఎత్తుకు వెళుతూ సొమ్ము చేసుకుంటున్నారు. తాజాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శనివారం వరిధాన్యాన్ని దొంగిలిస్తూ సనుగుల గ్రామంలోని గంగిరెద్దుల కాలనీకి చెందిన ఓ మహిళ పట్టుబడింది. మల్యాల గ్రామానికి చెందిన మొత్కుపల్లి రాజవ్వ - తిరుపతి దంపతులకు చెందిన వరి ధాన్యం కొనుగోళ్లు లేకపోవడంతో మార్కెట్ లోనే నిలువ ఉంచారు. ఇదే అదునుగా కొంతమంది మహిళలు శనివారం ధాన్యపు రాశుల వద్ద రైతులు ఎవరూ లేకపోవడంతో గుట్టుచప్పుడు కాకుండా సంచులతో నింపుకుంటుండగా రైతు రాజవ్వ ఆ మహిళ దొంగను పట్టుకుంది. మిగతా దొంగలు పారిపోవటంతో దొంగలించిన మహిళకు దేహశుద్ధి చేసి చందుర్తి పోలీసులకు సమాచారం అందించారు. అయితే ప్రభుత్వం సరైన సమయంలో కొనుగోలు జరపకపోవడంతోనే ధాన్యాన్ని దొంగలు ఎత్తుకు వెళుతున్నారని వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



**మే 31 లోపు ఎస్సీ గురుకులాల్లో**

**జూనియర్ ఇంటర్ సీట్లకు దరఖాస్తు గడువు**

**ఎస్సీ గురుకుల సొసైటీ జిల్లా సమన్వయ అధికారి జె.జె.థెరిస్సా**

పెద్దపల్లి ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), మే 25: మే 31 లోపు ఎస్సీ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి మిగిలిపోయిన జూనియర్ ఇంటర్ సీట్లకు దరఖాస్తు చేసుకోవాలని ఎస్సీ గురుకుల సొసైటీ జిల్లా సమన్వయ అధికారి జె.జె.థెరిస్సా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి నాన్-సిఓఈ కళాశాలల్లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరములో మిగిలిపోయిన సీట్లభర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని, 2023-24 లో పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు మే 31 లోపు గురుకుల సొసైటీ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సిఈసి, హెచ్ఈసి, ఒకేషనల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని, ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు రుసుము వంద రూపాయలు ఆన్ లైన్ లో చెల్లించి తమ దరఖాస్తులను మే 31 లోపు సమర్పించాలని ఎస్సీ గురుకుల సొసైటీ జిల్లా సమన్వయ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# గాలివాన భీభత్సం

కథలపూర్, మే 25(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలంలో శనివారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన వాన భీభత్సం సృష్టించింది. మండలంలోని పలు గ్రామాల్లో అక్కడక్కడ భయంకరమైన ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. తాండ్రియాలలో 50 ఏళ్ల నాటి చింతచెట్టు, వెనటేశ్వరస్వామి దేవాలయం గుట్టకింద గల మర్రిచెట్టు కొమ్మలు విరిగి నేలవాలాయి. చెట్టుకొమ్మలు విరిగి ఆర్అండ్‌బి రహదరారికి అడ్డంగా విరిగిపడ్డాయి. ఈదురుగాలుల ధాటికి పలుచోట్ల పెద్ద చెట్లు నేలకొరిగాయి. గాలి భీనత్సానికి ఇళ్లపై ఉన్న ఇనుప రేకులు విద్యుత్ తీగలపై పడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

# పల్లె ప్రగతిలో ఆకస్మిక తనిఖీ

**జిల్లా పంచాయతీ అధికారి**

శంకరపట్నం, మే 25(ప్రజా జ్యోతి) మండల పరిధిలో కొత్తగట్టు గ్రామం లో పల్లె ప్రగతి లో పనులు జిల్లా పంచాయతీ అధికారి రవీందర్ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు పల్లె ప్రగతిలోని వైకుంఠధామం నర్సరీ పల్లె ప్రకృతి వనం కంపోస్ట్ షెడ్ క్రీడా ప్రాంగణం తనిఖీలు నిర్వహించారు గ్రామంలో ప్రతిరోజు తడి పొడి చెత్తను కంపోస్ట్ షెడ్ కు తరలించాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు ఈ తనిఖీలు నిర్వహిస్తుండగా జిల్లా అధికారి వెంబడి ఎంపీ ఓ యం డి కాజా బస్సురుద్దీన్ పంచాయతీ కార్యదర్శి స్వప్న సిబ్బంది పాల్గొన్నారు

# నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



ఇల్లంతకుంట మే 25 ( ప్రజా జ్యోతి) మండలంలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తే బాధ్యులపై కేసులు నమోదు చేస్తామని ఎస్సై ఎల్ రాజు గౌడ్ హెచ్చరించారు. మండల కేంద్రంలోని వైశ్య భవన్ లో వ్యవసాయ శాఖ అధికారులు, విత్తన డీలర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై ఎల్ రాజు గౌడ్ మాట్లాడుతూ నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు ఎరువులు నిషేధిత పురుగు మందులు అంటగట్టే ప్రయత్నం చేయొద్దని రైతుకు నష్టం కలిగేలా వ్యవహరిస్తే సహించబోమన్నారు. రైతుల అవసరాలను ఆసరాగా చేసుకుని వ్యాపారులు విత్తనాల కృత్తిమ కొరత సృష్టించి ధరలు పెంచిన అవసరానికి మించి నిలువ చేసిన చర్య తప్ప అని చెప్పారు. మార్కెట్లో నకిలీ విత్తనాల విక్రయం జరగకుండా వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రైతులకు ఏమాత్రం నకిలీ విత్తనాలని అనుమానం ఉన్న అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు గంగ, రవళి, అర్చన, జ్యోతి, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ



వేములవాడ, మే 25, (ప్రజా జ్యోతి): వేములవాడ పట్టణంలోని బాలానగర్ మాజీ ఎంపీటీసీ తుమ్మ లూర్థు రెడ్డి తల్లి తుమ్మ అన్నమ్మ ఇటీవల మరణించగా, వారి కుటుంబ సభ్యులను శనివారం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట రాయపు రెడ్డి, బాలస్వామి రెడ్డి, భరత్ రెడ్డి, గుడిసె దేవరాజు, విజయ్ యాదవ్, అజీమొద్దిన్ తదితరులు ఉన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

**రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ - ఆవశ్యకత అంశంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం**




సిరిసిల్ల టౌన్: మే 25(ప్రజా జ్యోతి) భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో ఫీజుల నియంత్రణ ఆవశ్యకత అనే అంశంపై జిల్లాలోని వివిధ విద్యార్థి యువజన ప్రజాసంఘాలను కలుపుకొని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఉద్దేశించి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గాంతుల మహేష్, మల్లారపు అరుణ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ , భీమ్ ఆర్మీ జిల్లా అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్ కుమార్,లంబాడి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు బానోతు నరేష్ నాయక్, బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్, ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్, కుర్ర రాకేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలల్లో ఫీజుల నియంత్రణ చట్టం లేకపోవడం వల్ల విచ్చలవిటిగా ఫీజులు వసూలు చేస్తున్నారని నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలను నడిపిస్తూ, అనుమతులు లేని పాఠశాలలు కూడా రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉన్నాయని నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల ఆవరణంలోని పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్, టై, బెల్టు, ఇతర సామాగ్రిని అమ్ముతూ విద్యను వ్యాపారం చేస్తున్నారని అన్నారు.ప్రతి పాఠశాలలో వసూలు చేస్తున్నా ఫీజులు నోటీస్ బోర్డులో పెట్టాలి కానీ ఈ యొక్క పాఠశాల అలా చేయడం లేదని చాలా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఇంటర్నేషనల్ ,ప్లే స్కూల్, డీజీ ,సీబీఎస్సీ, లీడ్, కరికులం పేరుతో తోక పేర్లు పెడుతూ మోసపూరిత ప్రకటనలు చేస్తూ విద్యార్థులను తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఇప్పటికి జిల్లాలో ఈ విద్యాసంస్థల ప్రారంభంలో చాలా పాఠశాలలకు అనుమతి లేకుండా సమ్మర్ క్యాంపు ల పేరిట అడ్మిషన్లు చేస్తూ తరగతులు నిర్వహిస్తున్నారని జిల్లాలో ఇంత విద్యా వ్యాపారం జరుగుతున్న విద్యాశాఖ అధికారులు కనీసం స్పందించకపోవడం సిగ్గుచేటని గత పదవ తరగతి ఫలితాలలో చాలా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు వచ్చిన ఫలితాలను తారుమారుగా రాణి ఫలితాలను ప్రకటించుకుని ప్రచారం చేస్తూ విద్యార్థులను,తల్లిదండ్రులను మోసం చేసిన సందర్భాలు కూడా జిల్లాలో ఉన్నాయని వీటన్నిటికీ ప్రధాన కారణం విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడం అని స్పష్టంగా అర్థమవుతుందని వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి ప్రతి పాఠశాలను తనిఖీ చేయవలసిన అవసరం ఉందని ప్రతి మండలానికి రెగ్యులర్ ఎంఈఓ లు ఈ విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కేటాయించాలని ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికడుతూనే ప్రభుత్వ పాఠశాలలకు బలోపేతానికి కృషి చేయాలని పాఠశాల ప్రారంభానికి ముందే ప్రతి ప్రభుత్వ పాఠశాలకు పాఠ్యపుస్తకాలు యూనిఫాంలు సకాలం అందేలా చర్యలు తీసుకోవాలని పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని లేనియెడల భవిష్యత్తులో అన్ని విద్యార్థి యువజన ప్రజా తల్లిదండ్రుల సంఘాలను కలుపుకొని ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆదిత్య, రాజు, వేణు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి

**అంతరాయం కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి**

**సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం**





గోదావరిఖని, మే 25 (ప్రజా జ్యోతి) 2024-25 ఆర్థిక సంవత్సరం నిర్దేశిత బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరాం ఆదేశించారు.శనివారం ఆయన బొగ్గు ఉత్పత్తి ,ఉత్పాదకత,బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపు పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు డైరెక్టర్(ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, డైరెక్టర్ (ఆపరేషన్స్ అండ్ పా) ఎన్.వి.కే శ్రీనివాస్, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) జి.వెంకటేశ్వర రెడ్డి,అన్ని ఏరియాల జియం లతో పాటు ఆర్జీవన్ఆర్.జి. 1 ఏరియా జిఎం చింతల శ్రీనివాస్, ఏజీఎం ఐఇడి ఆంజనే యులు హాజరయ్యారు.ఆర్జీ-1 ఏరియాలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాదించేందుకు చేపత్తాల్సిన ప్రణాళికలు, బొగ్గు రవాణా, ఓవర్ బర్డెన్ తొలగింపు, నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు చేపట్టవలసిన ప్రణాళికల పై దిశా నిర్దేశం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఆర్జీ-1 ఏరియాలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని, ఉత్పత్తి పెంచేందుకు తీసుకోవలసిన ప్రణాళికలు, ఓవర్ బర్డెన్ తరలింపు,గనులలో తీసుకోవాల్సిన రక్షణ చర్యల పై చర్చించారు. ఈ సంద ర్భంగా బలరాం మాట్లాడుతూ నెలవారి సాధించాల్సిన ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలు ,విది విధానాలను బొగ్గు రవాణా సమయంలో తీసుకోవలసిన క్వాలిటీ, రక్షణ చర్యలను వివరించారు. ఈ సంవత్సరంకు గాను నిర్ధేశించిన ఉత్పత్తి సాధించుటకు చేపట్టవలసిన ప్రణాళికలు, రానున్న వర్షాకాలం దృష్ట్యా ఉత్పత్తికి అంతరాయం కలగకుండా తగిన జాగ్రతలు, చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఉపరితల గనులలో వర్షాకాలం దృష్ట్యా నూతన వాటర్ పంపుల ఏర్పాటు, పంపుల సామర్థ్యం పెంపొందుటకు చేపట్టవలసిన చర్యలు, వర్షపు నీటిని తొలగించడానికి చేపట్ట వలసిన ప్రణాళికలు, ఉపరితల, భూగర్బ గనులలో యంత్రాల వినియోగం,వాటి పనితీరు పై వివరించారు.

# విత్తనాల కొనుగోలుపై రైతులకు అవగాహన కార్యక్రమం



మల్యాల, మే 24 (ప్రజా జ్యోతి) మల్యాల మండలంలోని మల్యాల,గుడిపేట, ముత్యంపేట,నూకపెల్లి,లంబాడిపెల్లి,మ్యాడంపెల్లి, సర్వాపూర్ గ్రామాలలో ప్రభుత్వ మరియు జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు శనివారం విత్తనాల కొనుగోలులో సూచనలు గురించి అవగాహన కార్యక్రమం రైతులతో సమావేశం నిర్వహించారు.రైతులు తప్పనిసరిగా విత్తనాలను కొనుగోలు చేసేటప్పుడు కంపెనీ లేబుల్,గడువు కాల పరిమితి మరియు కొనుగోలు రసీదును తీసుకోవాలని తెలిపారు. పంట కాలం పూర్తయ్యేవరకు రసేదును,విత్తన సంచులను భద్రపరచుకోవాలనీ తెలిపారు. పత్తి విత్తనాలను లైసెన్స్ పొందిన షాపు లోనే కొనాలని,బిజీ టు విత్తనాలను కొనుగోలు చేయాలని ఎవరైనా బయటి వ్యక్తులు లూజు విత్తనాలను పాలిథిన్ కవర్లో కానీ,గుడ్డ సంచులు లలో అమ్మిన యెడల సమాచారం ను అందించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి కే చంద్ర దీపక్,ఏఈఓ ఎన్ కారుణ్య కుమార్,ప్రశాంత్, మంజుల,మరియు శ్రీనివాస్ లు రైతులు పాల్గొన్నారు.



# గత పదేళ్లు రైతులను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీ



ఇల్లంతకుంట మే 25 (ప్రజా జ్యోతి) గడిచిన 10 సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ మానకొండూరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుల వెంకటి అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ పాలనలో కలిసిన ధాన్యం కొనే దిక్కులేదు అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే పైసా సాయం లేదు. పంటల బీమా పథకం లేదు. ఖమ్మంలో మిర్చికి ధర అడిగినందుకు గిరిజన రైతులకు బేడీలు, పత్తి రైతుల ఆత్మహత్యల కోసం విన్నది లేదు, రైతులకు ఎరువులు ఫ్రీ అని మోసం చేసి మొండి చేయి చూపించారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్న పది సంవత్సరాలు రైతులకు ఏం చేశారని మాజీ మంత్రులు కేటీఆర్ ,హరీష్ రావు ఆత్మ పరిశీలన చేసుకోవాలని అన్నారు. రైతుల సంక్షేమం గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.



## బీడీ కార్మికులకు వేతనాలు పెంపుదల

మెట్ పల్లి ప్రతినిధి మే 25 ( ప్రజా జ్యోతి ) : మే 20 24 హైదరాబాద్ బీడీ పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులకు నెలసరి ఉద్యోగులకు ప్యాకింగ్ కార్మికులకు వేతనాలు పెంచడం జరిగింది. నెలసరి ఉద్యోగులకు ప్రస్తుతం ఉన్న వేతనం పైన 1700 రూపాయలు ప్యాకింగ్ కార్మికులకు 3650 రూపాయలు, బీడీ కార్మికులకు వెయ్యి, బీడీలకు వేతనం ఉన్న కూలీపై నాలుగు రూపాయల 25 పైసలు చెల్లించుటకు ఒప్పందం జరిగిందని కార్మికుల తెలిపారు.శనివారం తెలంగాణ బీడీ మేనీ ఫ్యాక్చర్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర బీడీ కార్మిక సంఘాల ప్రతినిధులతో హైదరాబాదులోని కొంపెల్లి మండలంలో హోటల్ మినీ వేరా గ్రాండ్ హోటల్లో చర్చలు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు సుదీర్ఘంగా చర్చలు అనంతరం ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో బీడీ యజమానుల సంఘం అధ్యక్షులు హితేంద్ర, ఉపాధ్యాయ జనరల్ సెక్రెటరీ ధర్మేంద్ర గాంధీ, ఇతర బీడీ ఫ్యాక్టరీ ప్రతినిధులు రష్మికాంత్, పటేల్, రామన్ భాయ్, ప్రభాకర్ లతో బీడీ కార్మిక సంఘాల ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బి.గోవర్ధన్, ప్రధాన కార్యదర్శి సుతారి రాములు, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ముక్రం,రాం రెడ్డి, భాను చందర్ లు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఏడు లక్షల మంది బీడీ కార్మికులకు ఉపాధి పొందుతున్న వారికి పెరుగుతున్న ధరలకు అనుకూలంగా కాస్త ఊరట కలిగింది. కార్మికులు ఐక్యంగా ఉండి ఎగవేత వేయకుండా పోరాడి సాధించుకోవాలని కార్మిక సంఘాల నేతలు కోరారు.

### కరాటే శిక్షణ తరగతులు సద్వినియోగం చేసుకోవాలి

**సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్**



వేములవాడ, మే 25, (ప్రజాజ్యోతి): వేములవాడలో పట్టణంలోని సినారె కళామందిరంలో ప్రతీ రోజు ఉదయం 6.30.8.00 గంటల వరకు సాయంత్రం5.30 నుండి 7.00 గంటల వరకు కరాటే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ తెలిపారు. ఆసక్తి గల వారు కరాటే శిక్షణ తరగతులు వినియోగించుకోవాలని కోరారు వివరాలకు ఫోన్ నెంబర్ 9440029728 సంప్రదించాలని పేర్కొన్నారు.

## ఎస్సీ స్టడీ సర్కిల్ కు సందర్శన

**జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ**

పెద్దపల్లి ప్రతినిధి (ప్రజా జ్యోతి), మే 25: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ బాలికల వసతి గృహం లో గల ఎస్సీ స్టడీ సర్కిల్ ను శనివారం నాడు పెద్దపల్లి జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ సందర్శించి, విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఇట్టి సందర్శనలో జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ ఆఫీసర్ నాగలైశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# సహకార సంఘం ఎన్నికల షెడ్యూల్విడుదల

**జూన్ 6న పోలింగ్.. ఫలితాల విడుదల**

రాజన్న సిరిసిల్ల, మే 25, (ప్రజాజ్యోతి): సహకార రంగంలో ప్రతిష్టాత్మకంగా పేరొందిన సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. సిరిసిల్ల, ఎల్లారెడ్డిపేట రెండు మండలాల్లో బ్యాంకింగ్ రంగంలో సేవలు అందిస్తున్న సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ ఎన్నికలను ప్రధాన పార్టీలు ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నాయి. గత ఎన్నికల్లో బీఆర్ఎస్ చైర్మన్ స్థానం దక్కించుకోవడానికి కీలకంగా –వ్యవహరించింది. ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వం ఉండడంతో ఆ పార్టీ అర్బన్ బ్యాంక్ ఎన్నికలను సీరియస్ గా తీసుకోనుంది. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు అభ్యర్థుల ఎంపికపై సమావేశాలు నిర్వహించారు. మరికొందరు స్వతంతంగా రంగంలోకి దిగడానికి సిద్ధమవుతున్నారు. షెడ్యూల్ వెలువడడంతో పట్టణంలో వాతావరణం ఆశావాహుల కదలికలతో సందడిగా మారింది.

### 12 మంది డైరెక్టర్లు 9 స్థానాల్లో జనరల్

సిరిసిల్ల సహకార అర్బన్ బ్యాంక్ ఎన్నికలకు సంబంధించిన రిజర్వేషన్ వివరాలను రాష్ట్ర కోఆపరేటీవ్ ఎన్నికల ఆథారిటి శుక్రవారం షెడ్యూల్ విడుదల చేసింది. ఈనెల 27 నుంచి 29 వరకు నామినేషన్ స్వీకరణ, 30న నామినేషన్ పరిశీలన, 31న ఉపసంహరణ, జూన్ 6వ తేదిన పోలింగ్, అదే రోజున కౌంటింగ్ చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నారు. 12 డివిజన్లుగా విభజించారు. 12 డైరెక్టర్ల స్థానాల్లో ఎస్సీ, ఎస్టీలకు ఒక స్థానం, మహిళలకు రెండు స్థానాలు రిజర్వ్డ్ చేశారు. మిగతా 9 డైరెక్టర్ స్థానాలు జనరల్ గా ఉన్నాయి. 1, 2, 3, 4, 6, 8, 11, 12 వార్డులు –జనరల్, 5వ వార్డు ఎస్సీ, ఎస్టీలకు, 7, 10 మహిళలకు రిజర్వ్డ్ చేశారు. అర్బన్ బ్యాంక్లో 6900 మంది సభ్యులు ఉండగా ఓటు హక్కు కలిగిన వారు 6177 మంది ఉన్నారు. ఇందులో పురుషులు 4800 మంది, మహిళలు 1376 మంది ఓటర్లుగా ఉన్నారు. ఇప్పటికే పలువురు ఆశావాహులు ఓటర్ లిస్టు తీసుకోవడం, ఓటర్ల వివరాలు సేకరించడం వార్డుల్లో తమ మద్దతుదార్లతో మాట్లాడుతున్నారు.

### సహకార రంగంలో 40 సంవత్సరాలు

సిరిసిల్ల అర్బన్ బ్యాంక్ సహకార రంగంలో ప్రత్యేక గుర్తింపును సాధించింది 1983 ఏప్రిల్ 4వ తేది నుంచి బ్యాంకింగ్ రంగంలో సేవలు అందిస్తోంది. 40సంవత్సరాల క్రితం రూ.4.05 లక్షల వాటాధనంతో ప్రారంభించిన బ్యాంక్ గడిచిన ఆర్థిక సంవత్సరం వరకు రూ.94 కోట్ల డిపాజిట్లతో ముందుకు సాగుతోంది. గృహనిర్మాణాలు, బంగారు నగల తాకట్టు, డిపాజిట్లు, వ్యాపార మిత్ర, బిజినెస్లకు సంబంధించి రుణాలు అందిస్తున్నారు. దీంతోపాటు బ్యాంక్ ఖాతాదారులకు ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన సౌకర్యం కల్పిస్తున్నారు. 1983 నుంచి ఇప్పటి వరకు బ్యాంక్ –చైర్మన్లు, పర్సన్ ఇన్చార్జిలుగా గౌడ విఠల్, ఎన్.గంగాధర్రావు, జె.రామమూర్తి, జె.నాగేశ్వర్రావు, టి. సుదర్శన్రెడ్డి, పి.నర్సింహారెడ్డి, గూడూరి పర్శరాం, పి.గోపాల్రావు, కోడం చిన్నవెంకటేశం, సిహెచ్ శ్రీహరి, గూడూరి ప్రవీణ్, గాజుల –బాలయ్య, ధార్మం లక్ష్మీనారాయణ, గాజుల నారాయణ, గడ్డం విఠల్ పని చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో మరోసారి పాలకవర్గం పగ్గాలు చేపట్టడానికి ఆశావహులు సిద్ధమవుతున్నారు. అధికార పార్టీ నాయకులు అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో తమ జెండా పాతాలని ఎత్తులు వేయగా, బీజేపీ, బీఆర్ఎస్ తమ పట్టు నిలుపుకోవాలని సీరియస్ గా ఉన్నారు.

# సీపీఆర్ చేసి నిండు ప్రాణాన్ని కాపాడిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాస్

**కానిస్టేబుల్ శ్రీనివాస్ కు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందన**





సిరిసిల్ల, మే 25, (ప్రజాజ్యోతి): హార్ట్ ఎటాక్ తో కుప్పకూలిన ఓ మహిళకు తంగళ్లపల్లి పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న గడ్డమీది శ్రీనివాస్ సిపిఆర్ చేసి ప్రాణాలు కాపాడాడు. తండ్రి శంకర్ మరణ వార్త విని గుండె పోటుకు గురై కుప్పకూలిన సిరిసిల్ల పట్టణానికి చెందిన గాంధీ నగర్ కు చెందిన చిలగాని అనూహ్య అనే మహిళా ఇంట్లో నుండి కేకలు వినబడడంతో వెంటనే స్పందించి ఇంట్లోకి పరిగెత్తుకు వెళ్ళి ఆమెకు సీపీఆర్ చేశాడు. అక్కడ ఏం జరిగిందో ఇంట్లో వాళ్లు గమనించేలోపే, అక్కడే ఉన్న కానిస్టేబుల్ శ్రీనివాస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే స్పందించారు. ఆమెకు గుండెపోటు వచ్చినట్లు గుర్తించి వెంటనే సీపీఆర్ చేశారు. అనంతరం సమీపంలోని ఆస్పత్రికి తన సొంత వాహనంలో తరలించారు. కానిస్టేబుల్ చాకచక్యంతో ఆమె ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం ఆమెకు తారక రామారావు హాస్పటల్ లో మెరుగైన చికిత్స అందిస్తున్నారు. సీపీఆర్ చేసి మహిళ ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఈ సందర్భంగా పలువు అభినందించారు.

# దుబాయ్ లో రియల్ ఎస్టేట్ వ్యాపారి బీరం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

వేములవాడ, రాజన్న సిరిసిల్లా.. మే 25, (ప్రజాజ్యోతి): దుబాయ్ లోని ప్రముఖ కంపెనీ "క్యూరెస్సి హెల్త్ కేర్" ఎల్ ఎల్ సి అధినేత, రియల్ ఎస్టేట్ వ్యాపారి బీరం సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం కంపెనీ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కంపెనీ కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.సుధాకర్ రెడ్డి నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉంటూ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ణి కోరుకున్నారు.అనంతరం సుధాకర్ రెడ్డి ని ఘనంగా సన్మానించి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.కష్టం,కన్నీళ్ళ విలువ తెలిసిన సుధాకర్ రెడ్డి అనతికాలంలోనే దుబాయ్ లో ఉన్నతమైన స్థాయికి చేరుకున్నారు.దుబాయ్ రియల్ ఎస్టేట్ వ్యాపార రంగంలో తన కంటూ మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నారు.మంచి మనసుకు మారు పేరుగా నిలిచే సుధాకర్ రెడ్డి తన కంపెనీలో నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తూ వారికి కొండంత అండగా నిలుస్తున్నారు.దీంతో పాటుగా దుబాయ్ కష్టాల్లో ఉండే ఎందరో గల్ఫ్ కార్మికులకు తనవంతు సహాయసహకారాలు అందిస్తూ తన మానవత్వాన్ని చాటుకుంటున్నారు.తన జన్మదినం పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించిన కంపెనీ ఉద్యోగులకు సుధాకర్ రెడ్డి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.తనను నమ్ముకున్న ప్రతి ఒక్కరూ జీవితంలో గొప్పగా రాణించి ఉన్నతమైన స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారి రాధరపు సత్యం,నమన్ జైది, ప్రసన్ చైత్రి,రిట నౌగ్,సారా ఖాన్,గాయత్రి




విజి,మనీషా ఖాన్,శెల్లాకుమ్,భాస్కర్ ఆరైజ్ ,దీక్షా తాప, క్రిస్టెన్ జాయ్,కేథరిన్ అక్కినో,రాజేంద్ర పోగుల,మొహమ్మద్ షహజాద్,నాగరాజు ,ఫైజా ఫిరోజ్, సంతోష్ ఔట్ల,దుర్గాప్రసాద్,డాక్టర్ నూరుల్ సిద్ది ఖాన్,గోపీనాథ్, సభ ఆయాజ్,షేఖ్ హిజాజి,సందీప్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ పదవిని బాధ్యతగా నిర్వర్తిస్తా

**మంథని మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి**



మంథని, మే (ప్రజా జ్యోతి) : మంథని మున్సిపల్ ప్రజలకు అందుబాటులో ఉంటూ చైర్మన్ పదవిని బాధ్యతగా నిర్వహిస్తానని చైర్ పర్సన్ రమా సురేష్ రెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని తమ చెరువు కట్ట వాటర్ ట్యాంక్ నీరు రోడ్లపై నిలిచి పాదచారులకు, వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఆ ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సైతం పూర్తిగా అస్తవ్యస్తంగా తయారైందని పలువురు మున్సిపల్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన మున్సిపల్ చైర్మన్ శనివారం ఆ ప్రాంతాన్ని సందర్శించి తమ సిబ్బందితో తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రమా సురేష్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు ఆశీస్సులతో మున్సిపల్ చైర్మన్ పదవి చేపట్టామని తమ పదవిని హోదాగా కాకుండా బాధ్యతగా భావిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటున్నామన్నారు. ఏ చిన్న సమస్య ఉందని తమ దృష్టికి వచ్చిన వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు.

## సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి ఉరి వేసుకొని ఆత్మహత్య

శంకరపట్నం, మే 25(ప్రజా జ్యోతి) మండల పరిధిలోని ఉత్తరం గ్రామానికి చెందిన సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి శనివారం పోచమ్మ గుడి ప్రాంతంలో వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు స్థానిక ఎస్సై పాకాల లక్ష్మారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం ముత్తారం గ్రామానికి చెందిన కుదురు లక్ష్మయ్య సన్నాఫ్ వెంకటయ్య వయసు 75 సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి అనారోగ్య కారణంగా బిపి గుండె సంబంధిత ఆరోగ్య సమస్యల లకుకుటుంబ సభ్యులు చికిత్స చేయించిన అనారోగ్యంగా ఉండడంతో మనస్తాపానికి గురి అయి శనివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఇంటి నుండి బయటికి వెళ్లి పోచమ్మ గుడి ప్రాంతంలోని వేప చెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నా డని మృతుడి కుమారుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని

## 2వ రోజుఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు (512) మంది, రెండవ సంవత్సరం పరీక్షకు (187) మంది హాజరు

**ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**
**ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు (45) మంది, రెండవ సంవత్సరం పరీక్షకు (10) మంది గైర్హాజరు**



పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజా జ్యోతి), మే-25: జిల్లాలో ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం సప్లిమెంటరీ పరీక్షలు రెండవ రోజు శనివారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ రోజు ఆంగ్ల భాష పరీక్ష జరిగిందని, ఉదయం జరిగిన ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షకు (557) మంది హాజరు కావాల్సి ఉండగా, (512)మంది హాజరు కాగా,(45) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, అలాగే మధ్యాహ్నం జరిగిన ఇంటర్ రెండవ సంవత్సరం పరీక్షకు (197) మంది హాజరు కావాల్సి ఉండగా, (187) మంది హాజరు కాగా, (10) మంది గైర్హాజరు అయ్యారని, రెండవ రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## గంజాయి కేసులో ఇద్దరి అరెస్టు



రాయికల్, మే 25 (ప్రజాజ్యోతి) : రాయికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మార్చి 23న అక్రమంగా ఆరు కిలోల గంజాయి తరలిస్తున్న నలుగురు నిందితులను పట్టుకొని వారిని జైలు కి పంపడం జరిగిందని పోలీసులు తెలిపారు. గతంలో వారి వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసి, ఇతరులకు కొంత లాభానికి అమ్ముతున్న కోరుట్ల పట్టణానికి చెందిన అక్షిత్ (21), మల్లాపూర్ మండలం వేంపల్లి గ్రామానికి చెందిన నివేద్(19)లను జగిత్యాల రూరల్ సీఐ ఆరిఫ్ అలీ ఖాన్ అరెస్టు చేసి, వారి వద్ద నుండి రెండు సెల్ ఫోన్లు జప్తు చేసి, నిందితులను కోర్టులో హాజరు పరిచారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరణ

**తుమ్మేటి సమ్మిరెడ్డికి షోకాజ్ నోటీస్**

హుజూరాబాద్ / ప్రజా జ్యోతి : హుజూరాబాద్ నియోజకవర్గం జమ్మికుంట పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఒళ్ళాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి సలీం పాషా, వాసాల రామస్వామి గార్లను పార్టీ నుండి బహిష్కరించడంతోపాటు నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తుమ్మటి సమ్మి రెడ్డి గారికి షోకాజ్ నోటీస్ అందజేయడం జరుగుతుంది. హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఒడితెల ప్రణవ్ బాబు గారిపై ఉద్దేశపూర్వకంగా చేసిన విమర్శలు, కక్షపూరితంగా చేసిన అసందర్భ ఆరోపణలపై స్థానిక కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ద్వారా అందిన ఫిర్యాదుల మేరకు మరియు అంతర్గతంగా చర్చించుకోవలసిన పార్టీ విషయాలను బహిరంగంగా పత్రికా విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టకు భంగం కలిగేలా ప్రవర్తించిన కాంగ్రెస్ నాయకులు కసుబోజుల వెంకన్న, ఒళ్ళాల శ్రీనివాస్, ఎండి. సలీం, ఎండి. ఇమ్రాన్, ఎండి సలీం పాషా, వాసాల రామస్వామి పై ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అలాగే వీరిలో కొంతమంది పలుమార్లు కాంగ్రెస్ పార్టీ నుండి ఇతర పార్టీలోకి వలస వెళ్లడం తిరిగి రావడం బిజెపి, బి.ఆర్.ఎస్ పార్టీలకు మరియు ఆ పార్టీలకు చెందిన వ్యక్తులకు అనుకూలంగా వ్యవహరించడం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకత్వంపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ తీవ్రంగా పరిగణించింది. నియోజకవర్గంలో ఇటీవల జరిగిన రెండు ఎన్నికల్లో సీనియర్ కాంగ్రెస్ నాయకుల నాయకత్వంలో కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయడం కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన హామీలపై ప్రజలు సంపూర్ణ విశ్వాసం ఉంచి ఓటు వేసినప్పటికీ ఇదంతా తమ ద్వారానే జరిగిందని కేవలం తాము కష్టపడడం వల్లనే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు వచ్చాయి తప్ప కాంగ్రెస్ పార్టీ కానీ పార్టీ అగ్ర నాయకుల ప్రభావం ఏమీ లేదని గత నాలుగైదు మాసాల కింద కాంగ్రెస్ పార్టీలో చేరిన పార్టీ సిద్ధాంతాలు తెలియని వ్యక్తులు నియోజకవర్గానికి సంబంధంలేని నాయకుల ప్రమేయంతో పత్రిక విలేకరుల సమావేశాలు ఏర్పాటు చేసి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో అయోమయం కలిగే విధంగా ప్రవర్తించడాన్ని, కార్యక్రమాలు చేపట్టడాన్ని, వ్యవహరించడాన్ని జిల్లా కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తుంది. కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న వీరిపై పీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ జి చెన్నారెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లడంతోపాటు వారి ఆదేశానుసారం ఈ విధమైన చర్యలకు ఇక ముందు ఎవరూ సాహసించకుండా చేపట్టే కార్యాచరణలో భాగంగా పైన తెలుపబడిన నాయకులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు పత్రికాముఖంగా తెలియజేస్తున్నాం. ఈ క్షణం నుండి వీరికి కాంగ్రెస్ పార్టీ తో గాని, కాంగ్రెస్ పార్టీకి వీరితో గాని ఎలాంటి సంబంధాలు లేవనే విషయాన్ని స్థానిక నాయకులు, మరియు మీడియా మిత్రులు గుర్తించాలని తెలియజేస్తున్నాము. అలాగే సీనియర్ కాంగ్రెస్ నాయకుడని తనకు తానే ప్రచారం చేసుకుంటున్న జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి వ్యవహరించిన తీరును పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వారిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు వారికి కాంగ్రెస్ పార్టీ పక్షాన షోకాజ్ నోటీసు అందజేస్తూ వారికి ఈ నోటీసు అందిన నాటి నుండి వారం రోజుల లోపల వారిపై ఎందుకు చర్యలు తీసుకోకూడదో వివరణ ఇవ్వాలని తెలియజేస్తున్నాం..

# దొంగ బాబాలను, పూజారులను, జ్యోతిషులను నమ్మి మోసపోవద్దు

**వేములవాడ సీఐ వీర ప్రసాద్**
**లంకె బిందెల పేరిట మోసానికి పాల్పడ్డ ముగ్గురి రిమాండ్**

వేములవాడ, మే 25, (ప్రజాజ్యోతి): అమ్మగారి ఇంట్లో లంకె బిందెలు ఉన్నాయని నమ్మబలికి అమాయక మహిళను మోసగించిన ముగ్గురు కేటుగాళ్ళను వేములవాడ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. వేములవాడ పట్టణ సీఐ వీర ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం వేములవాడ మున్సిపల్ పరిధిలోని హన్మక్క పల్లి(కోనాయపల్లి)గ్రామానికి చెందిన సింగారపు అంజవ్వ అనే మహిళ గత ఏడాదిన్నరగా అనారోగ్యంతో బాధపడుతూ ఈ విషయాన్ని తన సమీప బంధువు ఎల్లయ్య దృష్టికి తీసుకువెళ్లింది. దీంతో ఎల్లయ్య వేములవాడ అర్బన్ మండలంలోని చంద్రగిరిలో మహిపాల్ అనే ఒక పూజారి ఉన్నాడని, అతని దగ్గరికి వెళ్లి నాటు వైద్యం(చెట్ల మందులతో కూడిన) చేయించుకుంటే నీకున్న రోగం నయమవుతుందని అంజవ్వను నమ్మబలికి మహిపాల్ దగ్గరికి తీసుకువెళ్లాడు. ఈ క్రమంలో వైద్యం కొరకు నిత్యం మహిపాల్ దగ్గరికి వెళ్తూ, వస్తున్న హన్మవ్వ తనకున్న అన్ని సమస్యలతో పాటు వ్యక్తిగత విషయాలను సైతం పంచుకుంది. ఇక ఇదే అదునుగా భావించిన మహిపాల్, అంజవ్వ జాతకం చూసి తన తల్లిగారి ఇల్లైన కోనాయపల్లిలో లంకె బిందెలు ఉన్నాయని, వాటిని తవ్వితీస్తే పెద్ద ఎత్తున బంగారం లభిస్తుందని, వాటిని తవ్వి తీసేందుకు పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు అవుతాయని నమ్మబలికాడు. ఇది నిజమని నమ్మిన అంజవ్వ



విడతల వారిగా మహిపాల్ కు డబ్బులు ఇవ్వడం ప్రారంభించింది. ఇలా సుమారు 20లక్షల రూపాయల వరకు మహిపాల్ కు అప్పజెప్పింది. ఇదే సమయంలో మహిపాల్, అంజవ్వల వ్యవహార శైలిని గమనించిన సుద్దాలకు చెందిన అబ్రహం అనే వ్యక్తి కొంతకాలం తర్వాత వీరువురిని సంప్రదించి లంకె బిందెల్లో నుండి తీసిన బంగారం కడిగేందుకు తాను సహకరిస్తానని చెప్పి వారితో జతకట్టాడు. అబ్రహం మాటలు నమ్మిన అంజవ్వ 10లక్షల రూపాయల వరకు అప్పజెప్పింది. ఇలా మొత్తం 30లక్షల రూపాయలు ఇద్దరికి అప్పజెప్పింది. అయితే రోజులు గడుస్తున్నా మహిపాల్, అబ్రహం లు చెప్పిన విధంగా జరగకపోవడం, ఇచ్చిన డబ్బుల విషయంలో వారు ఇద్దరు స్పందించకపోవడంతో ఇక మోసపోయానని గ్రహించిన అంజవ్వ చేసేదేమీ లేక వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. అంజవ్వ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించామని, ఈ క్రమంలో మహిపాల్, అబ్రహం, ఎల్లయ్యలను చాకచక్యంగా పట్టుకుని వారిపై కేసు నమోదు చేసి శనివారం రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. దొంగ బాబాలను, పూజారులను, జ్యోతిషులను నమ్మి మోసపోవద్దు: సీఐ వీర ప్రసాద్ అమాయక ప్రజలను ఆసరాగా చేసుకుని ఈ మధ్య కాలంలో కొంతమంది సాధారణ వ్యక్తులే సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో బాబాలు, పూజారులు, జ్యోతిష్యం చెబుతాం అనుకుంటూ వచ్చి ప్రజలను బురిడీ కొట్టించి అక్రమ మార్గంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని, మూఢ నమ్మకాలను విశ్వసించవద్దని, అసాంఘిక, చట్టవ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడుతున్న వారి పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఇలాంటి వారి వల్ల మోసపోయిన వారు ఇంకా ఎవరైనా ఉంటే నిర్భయంగా వచ్చి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయవచ్చని సీఐ వీర ప్రసాద్ పేర్కొన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

మంథని రూరల్, మే (ప్రజా జ్యోతి) : మంథని మండలం సిరిపురం బ్యారేజ్ ప్రాంతంలో రేషన్ బియ్యం తరలిస్తున్నారని సమాచారం మేరకు శనివారం వాహనాన్ని తనిఖీ చేయగా 35 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఎలాంటి అనుమతులు లేకుండా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పట్టుకొని మంథని పోలీస్ స్టేషన్ కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే రంజిత్ అనే వ్యక్తి గత కొంత కాలంగా సిరిపురం రేషన్ డీలర్ రాములు వద్ద బియ్యాన్ని కొనుగోలు చేసి ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాన్ని మంథని పోలీస్ స్టేషన్ కు తరలించి ఫిర్యాదు చేయగా బియ్యం తరలిస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు మంథని ఎస్సై ఏ వెంకటకృష్ణ పేర్కొన్నారు.




## ఎన్టీఆర్ జయంతిని విజయవంతం చేయాలి

**టీడీపీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్**

కోరుట్ల టౌన్, మే 25 (ప్రజాజ్యోతి) : కోరుట్ల నియోజకవర్గంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, నటరత్న, పద్మ శ్రీ, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి, నటసార్వభౌమ, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత నందమూరి తారక రామారావు జయంతి కార్యక్రమం విజయవంతం చేద్దామని కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ కోరుట్ల నియోజకవర్గంలోని ఎన్టీఆర్ అభిమానులు, టీడీపీ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, మహిళా కార్యకర్తలు, మహిళా నాయకులు, అనుబంధ సంస్థలు, అందరూ కలిసి జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని, అలాగే కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో పార్టీ జెండా ఎగరవేసి, అనంతరం కేక్ కట్ చేసి మెట్ పల్లి పట్టణంలో హాస్పిటల్లో పండ్లు పంచడం, అలాగే ఎన్టీఆర్ విగ్రహం విగ్రహానికి పూల దండలు పాలాభిషేకం, అనంతరం ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో పండ్లు పంచుట, అలాగే మల్లాపూర్ మండల కేంద్రంలో పండ్లు పంచుట, అనాధాశ్రమంలో పండ్లు పంచుట కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో వివిధ మండలాల నాయకులు అనుబంధ సంస్థ నాయకులు అందుబాటులో ఉన్న గ్రామాలలో ఎన్టీఆర్ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.